క్లుప్తంగా

సింగరేణి సీఎండీకి సన్మానం



బలరాంను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

సత్తుపల్లి: ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శులు అస్గర్‌ఖాన్, జాహిద్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ బలరాంను సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్‌తో పాటు జియా అహ్మద్, గౌస్‌పాషా, ఖాజ మోయినోద్దీన్, మజహర్, ఫిరోజ్, సంపత్ ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యేకు వస్త్రాలు అందజేస్తున్న సభ్యులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని శ్రీవిజయదుర్గ అయ్యప్పస్వామి ఆలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఆలయ కమిటీ నిర్వాహకులు సత్కరించి నూతన వస్త్రాలు అందించారు. సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, చల్లగుళ్ల నర్సింహారావు, వెంకటనారాయణరెడ్డి, వీరిశెట్టి సురేష్, పాషా, శ్రీవైష్ణవి, గ్రాండ్ మౌలాలీ, పొండ్రి పాపారావు, ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మూరు వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కొణిజర్ల: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మండలంలోని పెద్ద గోపతిలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఊటుకూరి రంజిత్, దొడ్డా బాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. నరేంద్ర నాయుడు, చిన్నబాబు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, నరసింహారావు, కిషోర్ ఉన్నారు.

తల్లాడ: మండలంలోని తెలగవరంలో సోమవారం తలసేమియా, అనీమియా బాధితుల కోసం టీం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సర్పంచ్ తేళ్లూరి కృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు తేజ, నిఖిల్, సతీష్, రాజేంద్ర, నవీన్, మహేంద్ర, గణేష్, భాను, నరేష్, పుల్లారావు, రఘు, వేణు, రమేష్, సాయి, అభిషేక్ పాల్గొన్నారు.

ఘనంగా మహాపడిపూజ



పదునెట్టాంబడికి పూజ చేస్తున్న మాలధారులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయంలో మకరజ్యోతి సందర్భంగా సోమవారం రాత్రి మహాపడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నాచారం గుట్టపై ఏర్పాటు చేసిన మకరజ్యోతిని దర్శించుకున్నారు. గురుస్వాములు రామడుగు గురుప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అనుమోలు సురేష్ కుటుంబ సభ్యులు పడిపూజ నిర్వహించగా ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, అమరలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, శివకుమార్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం స్వాధీనం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని అయ్యగారిపేట వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని నారాయణపురానికి చెందిన పలువురు అక్రమంగా బియ్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సివిల్ సప్లయీస్ అధికారులకు అప్పగించినట్టు సీఐ మోహన్‌బాబు తెలిపారు.

సరుకులు అందజేత

వైరారూరల్: మండలంలోని ముసలిమడుగు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ము నాగేశ్వరరావుకు మంగళవారం లయన్స్‌క్లబ్ సభ్యురాలు గద్దె నీరజ జన్మదినం సందర్భంగా నిత్యావసర సరుకులు, ప్లాస్కోను అందజేశారు. క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేంద్రరావు, వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల అధ్యక్షుడు గురుస్వామి పాల్గొన్నారు.

గోదాదేవి కల్యాణం

ముదిగొండ: ముదిగొండలోని చెన్నకేశవస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు చిననరసింహాచార్యులు, రొంపిచర్ల సత్యనారాయణ చార్యులు, రెంపిచర్ల కిషోరా ఆచార్యులు కల్యాణ క్రతువు నిర్వహించారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుప్పుమంటున్న గంజాయి

వైరాలో విచ్చలవిడిగా వినియోగం

- కొనుగోలుకు రూ.100 నుండి రూ. వెయ్యి వరకు వెచ్చిస్తున్న యువకులు
- నానాటికీ పెరుగుతుండడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన
- పట్టనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు





గంజాయిని పీల్చేందుకు ఏర్పాటుచేసుకున్న బాటిల్

వైరా: చిన్న వయస్సులోనే యువత మత్తు పదార్థాలకు బానిసై పెడదోవ పడుతున్నారు. కనీసం 20 ఏళ్లు కూడా నిండని యువకులు గంజాయికి బానిసై గంజాయి సేవించడం వ్యసనంగా మార్చుకోని అటు ఆరోగ్యాన్ని కూడా పాడుచేసుకుంటున్నారు. ఇవి తెలిసిన తల్లిదండ్రులు ఏమి చేయాలో తోచక మదనపడుతున్నారు. ఈ సంఘటనలు ఎక్కడో కాదు వైరా పట్టణంలో గత కొన్ని నెలలుగా జరుగుతుందంటే ఏ స్థాయిలో గంజాయి అమ్మకాలు సాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

స్నేహితుల ప్రోత్సాహంతో..

ప్రారంభంలో ఇద్దరు స్నేహితుల మధ్య గంజాయి రుచిని చూసి అదికాస్తా అలవాటుగా మారుతుంది. సుదూర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి గంజాయి సేవిస్తున్నారు. చివరకు అదే గంజాయి సేవించలేకుండా ఉండలేని స్థితికి వెళ్లిపోయారు. పట్టణంలో యువకులు, విద్యార్థులు సైతం బానిసలుగా మారడంతో అటు తల్లిదండ్రులు చేతికి వచ్చిన కొడుకులను దండించలేక మందలించి వదిలేస్తున్నారు. వాళ్లల్లో ఎలాంటి మార్పు రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో యువకుల తల్లిదండ్రులు గడపుతున్నారు.

కొనుగోలు చేసి.. అమ్మకాలు

వైరాకు చెందిన కొందరు యువకులు ఖమ్మం, భద్రాచలం, అశ్వారావుపేట ప్రాంతాల్లో తమకు సంబంధించిన వారి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేస్తున్నారు. ఖమ్మంలో బైపాస్ రోడ్డు, ముస్తాఫానగర్, కాల్వొడ్డు బ్రిడ్జి ప్రాంతాల్లో చిన్నపాటి బడ్డీకొట్లలో రహస్యంగా దాచి ఉంచిన గంజాయిని కిలో రూ. 7 వేల నుండి రూ.10 వేల వరకు కూడా కొనుగోలు చేసి తీసుకుని వస్తున్నారు. వైరాలోని వాటిని చిన్నచిన్న ప్యాకెట్లు మార్చి రూ.300 నుండి రూ. వెయ్యి వరకు కూడా అమ్ముతున్నట్లు తెలిసింది. అలా విద్యార్థులు, యువకులకు అమ్మకాలు చేయగా వచ్చిన డబ్బుతో గంజాయి అవసరాలు తీర్చుకోవడం, జల్సాలు చేయడం పరిపాటి మారింది. గతంలో స్థానిక పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేసిన సందర్భాలు లేకపోలేదు.

సాయంత్రం వేళల్లో..

పట్టణంలో ప్రధానంగా ఉదయం, సాయంత్రం వేళల్లో హనుమాన్‌బజార్, బ్రహ్మణపల్లి, బోడేపూడి కాలనీ, శాంతినగర్, లీలా సుందరయ్యనగర్ తోపాటు పలు ప్రాంతాల్లో మైనర్లు, యువకులు గంజాయి కోసం ఒక దగ్గరకు చేరుతున్నట్లు తెలుస్తోంది. గంజాయిని పొడిగా చేసి సిగరెట్లలో కూర్చి తాగడం బాటిల్‌కి రంధ్రం చేసి అందులో గంజాయి వేసి వెలిగించి.. ఆపై పేపర్ రీల్ ద్వారా వచ్చే పొగ పీలుస్తారని సమాచారం. ఇలా పలువురు యువకులు గంజాయికి బానిసలవుతుండడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన పెరుగుతోంది.

కౌన్సెలింగ్ కరువు..

పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో పలు కాలనీలు ఉన్నాయి. అందులో చాలాచోట్ల నిత్యం యువకులు గంజాయి సేవించి తిరుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ విషయం పోలీసు సిబ్బందికి తెలిసినా యువకులకు కనీసం కౌన్సెలింగ్ ఇవ్వడం, మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే నష్టాలపై అవగాహన కల్పించడం వంటివేవీ చేయకపోవడం గమనార్హం.

అవగాహన కల్పిస్తాం..



గంజాయి అమ్మకాలపై నిఘా ఏర్పాటు చేసి గంజాయి మత్తులో ఉన్న యువకులకు త్వరలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసి గంజాయి సేవిస్తున్న యువకులను అదుపులోకి తీసుకుని విచారణ చేపడతాం.

– సునావత్ సాగర్, సీఐ, వైరా

మధిర అభివృద్ధే ధ్యేయం

అఖిలపక్ష నాయకుల భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నాయకులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

మధిర: మధిర నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. మధిరలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ఏర్పాటుచేసిన సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిపై నాయకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం భట్టి మాట్లాడుతూ మధిరకు ఓఆర్ఆర్ నిర్మించి, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తానని, చెరువు కట్టను విస్తరించి రోడ్డు వెడల్పునకు సత్వరమే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని జాలిముడి, కట్టలేరు, పంద్రేగుపల్లి ప్రాజెక్టుల ఆధునీకరణ, లెఫ్ట్, రైట్ కెనాల్స్ పనులను పూర్తి చేయించి మరింత ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని పేర్కొన్నారు.

సూచనలు చేసిన అఖిలపక్షం

ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు అభివృద్ధికి పలు సూచనలు చేశారు. మధిరను డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని, డిపోలో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు ఉద్యోగులను నియమించాలని కోరారు. అలాగే, డంపింగ్ యార్డ్, ధర్నా చౌక్, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి, లెదర్ పార్క్, పార్కులు, డబుల్ రోడ్ల నిర్మాణం ఆవశ్యకతను వెల్లడించారు. ఇంకా జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరగా ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు భట్టి తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు మొండితోక లత, శీలం విద్యాలత, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుతో పాటు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, రంగా శ్రీనివాసరావు, రమేష్, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మల్లాది హన్మంతరావు, నాగేశ్వరరావు, బెజవాడ రవి, నరసింహారావు, సైదులు పాల్గొన్నారు.



భట్టి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

మధిర ప్రజలకు రుణపడి ఉంటా..

- పౌరసన్మాన సభలో డిప్యూటీ సీఎం భట్టి

బోనకల్: గత పాలకులు రాష్ట్రంలో ఆర్థిక అరాచకత్వాన్ని సృష్టించి అప్పుల కుప్పగా మారిస్తే.. తాము రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బోనకల్‌లో మంగళవారం భట్టి విక్రమార్క దంపతులకు పౌరసన్మానం ఏర్పాటుచేయగా ఆయన మాట్లాడారు. తొలుత కలకోటలో కార్యకర్తలతో మాట్లాడిన భట్టి రావినూతలలో వైఎస్సార్, బోనకల్‌లో జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనకు నాయకులు భారీ గజమాలతో ఘనస్వాగతం పలకగా సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 109 రోజులు సాగిన పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని మేనిఫెస్టో తయారుచేశామని తెలిపారు. తన రాజకీయ జీవితంలో మధిర నియోజకవర్గ ప్రజలను మరిచిపోలేనన్నారు. మధిర ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదిస్తే, ఆనాడు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇచ్చిన వైఎస్సార్‌కు జీవితకాలం రుణపడి ఉంటానని భావోద్వేగంతో చెప్పారు. కాగా, మధిర నియోజకవర్గంలో ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటు చేసి మహిళలను ఉపాధి కల్పిస్తామని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వారానికోరోజు నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా, ఖమ్మం నగర అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జావీద్, నాయకులు రాయల నాగేశ్వరరావు, కోట రాంబాబు, పైడిపల్లి కిషోర్‌కుమార్, బంధం నాగేశ్వరరావు, గాలి దుర్గారావు, గుగులోతు రమేష్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, షాజహాన్, జానీమియా, చిట్టా సత్యనారాయణరెడ్డి, పాసంగులపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీసీసీ అభివృద్ధికి కృషి చేయండి



కల్లూరు: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న టీసీసీ సభ్యులు



తల్లాడ: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ రేలంగి నరసింహారావు, తదితరులు

కల్లూరు: తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్‌ను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.సుదర్శనం అన్నారు. మంగళవారం ఎన్ఎస్‌పీలోని ఈఎంఐ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ముద్రించిన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆనందరావు, రాష్ట్ర కన్వీనర్ ఎం.నిరీక్షణరావు, జిల్లా కార్యదర్శి జాన్‌వెస్లీ, కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కరుణమ్మ, మధిర మండలాధ్యక్షుడు సుదర్శన్, మండల అధ్యక్షులు ఇశ్రాయేలు, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి సహకారం

తల్లాడ: సమాజాభివృద్ధికి దాసరి మెమోరియల్ ఫౌండేషన్ సహకారాన్ని అందిస్తుందని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ రఘునాథబాబు అన్నారు. మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య, దాసరి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అడపాల వెంకటేశ్వర్‌రావు, సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, డి.అజయ్‌కుమార్, సోంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



తల్లాడ: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల 2005–06 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఆనాటి గురువులు శివరామక్రిష్ణ, రామారావు, అక్బర్, కాలేశ్వర్‌రావు, రమణలను ఘనంగా సన్మానించారు. గొల్లమందల నాగబాబు, అప్పారావు, మురళి, సురేష్, నరేష్, కామేశ్వరీ, అనూష, నాగమణి, శంకర్, అశోక్, నాగరాజు, బాలకృష్ణ, సురేష్, శైలజ, తిరుపతమ్మ, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

సంబురంగా..క్రాంతి పంచింది



సత్తుపల్లిరూరల్: గంగిరెద్దు వద్ద చిన్నారుల సందడి

సంక్రాంతి, కనుమ వేడుకలు సోమ, మంగళవారాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు గ్రామాల్లో తెల్లవారుఝాము నుంచే పండుగ శోభ సంతరించుకుంది. మహిళలు ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. ఈ సందర్భంగా ఇళ్లు, ఆలయాలు అలంకరించారు. పండుగ సందర్భంగా దేవాలయాలకు పెద్దసంఖ్యలో వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేశారు. పిండివంటలతో వీధులన్నీ ఘుమఘుమలాడాయి. హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నల ఆటపాటలు అలరించారు. బంధుమిత్రుల కోలాహలంతో ఇళ్లన్నీ కళకళలాడాయి. –సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: కుర్నవల్లిలో ముగ్గు వేస్తున్న చిన్నారి



వైరా: అయ్యప్ప స్వామి దేవాలయంలో మకరజ్యోతి దర్శనం..



ముదిగొండలో..



కొణిజర్లలో..



సత్తుపల్లిటౌన్: గంగిరెద్దు విన్యాసాలు

పోటీలు.. విజేతలకు బహుమతులు

చింతకాని: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పందిళ్లపల్లి, నాగులవంచ గ్రామాల్లో నిర్వహించిన క్రికెట్, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం బహుమతులను అందజేశారు. పందిళ్లపల్లి గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేరుతో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం కాలనీ జట్టు, ద్వితీయ స్థానంలో చింతకాని మండలం రామకృష్ణాపురం జట్టు, తృతీయ స్థానంలో పందిళ్లపల్లి జట్టు విజయం సాధించగా వారికి నగదు బహుమతులను అందజేశారు.

కబడ్డీ పోటీలు..

మండలంలోని నాగులవంచ గ్రామంలో చెగువేర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో ఉప్పలచెలక జట్టు, ద్వితీయ స్థానంలో చెరువుమాధారం, తృతీయ, నాల్గవ స్థానాల్లో నాగులవంచ జట్టు, ఐదవ స్థానంలో బోనకల్ జట్టు విజయం సాధించగా వారికి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లింగం రేణుక, ఆలస్యం నాగమణి, ఎంపీటీసీలు ఓర్సు వీరభద్రం, మునుకుంట్ల నాగరత్నం, ఇనుకుళ్ల నాగసూరారెడ్డి, తిరుపతిరెడ్డి, అనంతరెడ్డి, లింగం రాంబాబు, నంబూరి జనార్థన్, అంబటి వెంకటేశ్వర్లు, ఆలస్యం బస్వయ్య, కోలేటి నాగేశ్వరరావు, మునుకుంట్ల సుబ్బారావు, వెంకటేశ్వరరావు, యరదేశి గోపాలరావు, కొండా గోపీ, ఆలస్యం రవి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బొప్పకట్లపాలెం గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు యూత్ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. అంకాలాల్‌రెడ్డి, శీలం మురళీ కృష్ణారెడ్డి, నరాల లక్ష్మారెడ్డి, సత్య నారాయణరెడ్డి,ఎం బాలకృష్ణ, టి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత ధోనీ థండర్స్

కారేపల్లి: కారేపల్లి యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కారేపల్లి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో కారేపల్లి ధోనీ థండర్స్ జట్టు మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అంబేడ్కర్ నగర్ కాలనీ జట్టుపై గెలిచి విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన ధోనీ థండర్స్ జట్టుకు రూ.6వేలు నగదుతో పాటు, షీల్డు అందజేయగా, అంబేడ్కర్‌నగర్ కాలనీ జట్టుకు రూ.5వేలు, షీల్డు అందజేశారు. బీసీకాలనీ జట్టుకు తృతీయ బహుమతి రూ.4వేలు, షీల్డు, భారత్‌నగర్‌కాలనీ జట్టుకు రూ.3 వేలు, షీల్డు, రైల్వే క్వార్టర్స్ జట్టుకు రూ.2వేలు, షీల్డు, వర్తక సంఘం జట్టుకు రూ.వెయ్యి, షీల్డులను అందజేశారు. టోనీ వీరప్రతాప్, చెవుల చందూ, రవీందర్, జూపల్లి రాము, ఆదెర్ల విజయ్, నిర్వాహకులు హరి, అమీర్, నాగి, బాల, సాయి పాల్గొన్నారు.



చింతకాని: క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన అగ్రహారం కాలనీ జట్టు



కారేపల్లి: క్రికెట్ టోర్నీ బహుమతులతో విజేతలు



ఎర్రుపాలెం: బొప్పకట్లపాలెంలో కబడ్డీ పోటీల విజేతలు



వైరారూరల్: రెబ్బవరంలో ముగ్గుల పోటీలు..

క్రికెట్ పోటీలు..

ఏన్కూరు: సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను సర్పంచ్ చిర్రా రుక్మిణీ ప్రారంభించారు. ఉపసర్పంచ్ వేముల రమేష్, శెట్టిపల్లి నరేష్, నర్సింహారావు, కూరాకుల రమేష్, సీతారాములు, కోటేశ్వరావు, వెంకన్న ఉన్నారు.

ముగ్గుల పోటీలు..


ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో శ్రీలలితా రాజేశ్వరిదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, ఎంపీటీసీ కూరపాటి యశోద, శీలం అక్కమ్మ, ఉపాధ్యాయులు దండెం సత్యనారయణరెడ్డి, ఉప సర్పంచ్ నాగిరెడ్డి, చెరుకూరి కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త గుంటుపల్లి బాలాజీ, తదితరులున్నారు.



ఏన్కూరు: క్రికెట్ పోటీలు..

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం గ్రామంలో ముగ్గులపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

కల్లూరు: కల్లూరు పంచాయితీ పరిధిలోని గోపాలదేవునిబోయినపల్లి గ్రామంలో సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య తల్లిదండ్రులు శంభయ్య, తిరుపతమ్మల జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రోగ్రాం చైర్‌పర్సన్ లయన్ సంగం విజయలక్ష్మి, మిట్టపల్లి రాఘవరావు, సంగం రామకృష్ణ, మిట్టపల్లి వెంకటేశ్వరరావు, వీరభద్రారెడ్డి, స్వామిరెడ్డి, సంగం రఘురామ్, వార్డు సభ్యులు బానోత్ భద్రు, ఉపాధ్యాయులు ఆజ్మీరా రాజు, శిరీష, నాగమణిలు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడు ఆలయంలో ముగ్గుల పోటీలు..



కల్లూరు: విజేతలకు బహుమతుల అందజేత